42వేల కోట్ల రైటాఫ్

6 నెలల్లో ప్రభుత్వ బ్యాంకులు వదిలించుకున్న రుణాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 9: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) తొలి 6 నెలల్లో (ఏప్రిల్-సెప్టెంబర్) దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు రైటాఫ్ చేసిన రుణాల విలువ రూ.42,035 కోట్లుగా ఉన్నది. ఈ మేరకు సోమవారం పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి ప్రకటించారు. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) అత్యధికంగా రూ.8,312 కోట్ల రుణాలను ఖాతా పుస్తకాల నుంచి తొలగించిందని లోక్‌సభలో ఓ లిఖితపూర్వక సమాధానంలో మంత్రి పేర్కొన్నారు. ఆ తర్వాత స్థానాల్లో పంజాబ్ నేషనల్ బ్యాంక్ (రూ.8,061 కోట్లు), యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (రూ.6,344 కోట్లు), బ్యాంక్ ఆఫ్ బరోడా (రూ.5,925 కోట్లు) ఉన్నాయన్నారు. కాగా, 'రైటాఫ్ అంటే రుణాల రద్దు కాదు. కాబట్టి దీనివల్ల రుణగ్రహీతకు వచ్చే లాభమేమీ ఉండబోదు. రుణాలు తీసుకున్నవారు బ్యాంకులకు బకాయిపడే ఉంటారు. ఆ మొండి బాకీల వసూలుకు బ్యాంకులు రకరకాల పద్ధతుల్లో ఎప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటాయి' అని మంత్రి పంకజ్ చౌధరి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇదిలావుంటే ప్రభుత్వ రంగ బ్యాంకులు ఈ ఏప్రిల్-సెప్టెంబర్‌లో వసూలు చేసిన బకాయిల విలువ రూ.37,253 కోట్లుగా ఉన్నట్టు కూడా ఆయన తెలిపారు. ఇక గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో ప్రభుత్వ రంగ బ్యాంకులు రైటాఫ్ చేసిన రుణాల విలువ రూ.1.14 లక్షల కోట్లుగా ఉన్నది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2022-23) ఇది రూ.1.18 లక్షల కోట్లుగా ఉండటం గమనార్హం. దీంతో రెండున్నరేండ్లలో ప్రభుత్వ బ్యాంకుల లోన్ రైటాఫ్‌లు రూ.2.74 లక్షల కోట్లపైనేనని తెలుస్తున్నది. వీటిలో ఎక్కువ కార్పొరేట్ల రుణాలే ఉండటం గమనార్హం.

ఆర్బీఐ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా

రెవెన్యూ కార్యదర్శిని నియమించిన కేంద్రం

న్యూఢిల్లీ, డిసెంబర్ 9: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నూతన గవర్నర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి, రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రాను సోమవారం కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఆర్బీఐకి ఈయన 26వ గవర్నర్ కానున్నారు. ప్రస్తుత గవర్నర్ శక్తికాంత దాస్ పదవీకాలం మంగళవారం (డిసెంబర్ 10)తో ముగుస్తున్నది. ఈ క్రమంలోనే ఆయన స్థానంలోకి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలో రెవెన్యూ కార్యదర్శిగా పనిచేస్తున్న సంజయ్ మల్హోత్రాను మోదీ సర్కారు తీసుకొచ్చింది. ఈ మేరకు కేబినెట్ నియామకాల కమిటీ లైన్‌క్లియర్ చేసింది. బుధవారం (డిసెంబర్ 11) నుంచి మూడేండ్లపాటు ఆర్బీఐ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతల్ని నిర్వర్తించనున్నారు. ఐఐటీ కాన్పూర్ నుంచి కంప్యూటర్ సైన్స్‌లో ఇంజినీరింగ్ గ్రాడ్యుయేషన్‌ను పూర్తిచేసిన సంజయ్ మల్హోత్రా.. అమెరికాలోని ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీని సైతం పొందారు.

33 ఏండ్లలో..

33 ఏండ్ల తన కెరియర్‌లో ఎన్నో ప్రభుత్వ రంగ శాఖల్లో మరెన్నో బాధ్యతల్ని మల్హోత్రా నిర్వహించారు. రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో వివిధ హోదాల్లో విధులు నిర్వర్తించారు. విద్యుత్తు, ఆర్థిక, పన్నులు, ఐటీ, గనులు తదితర రంగాల్లో సమర్థవంతంగా పనిచేశారు. ప్రస్తుతం కేంద్ర ఆర్థిక శాఖలో రెవెన్యూ కార్యదర్శిగా పనిచేస్తుండగా, అంతకుముందు ఆర్థిక సేవల కార్యదర్శిగా ఉన్నారు. ముఖ్యంగా ప్రత్యక్ష, పరోక్ష పన్నులకు సంబంధించిన నిర్ణయాల్లో కీలకంగా వ్యవహరించారు.

నేడు దాస్ పదవీ విరమణ

ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ మంగళవారం పదవీ విరమణ చేయనున్నారు. రిజర్వ్ బ్యాంక్ 25వ గవర్నర్‌గా 6 ఏండ్లు పనిచేసిన ఆయన.. అప్పటి గవర్నర్ ఊర్జిత్ పటేల్ అనూహ్య రాజీనామాతో 2018 డిసెంబర్ 12న ఈ పదవిలోకి వచ్చారు. 1980 తమిళనాడు కేడర్ ఐఏఎస్ అధికారి అయిన దాస్.. కేంద్ర ఆర్థిక శాఖలోని వివిధ హోదాల్లో పనిచేశారు. ఈ క్రమంలోనే 8 కేంద్ర బడ్జెట్లలో భాగస్వాములయ్యారు. ఇక అమెరికాకు చెందిన గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్‌లో రెండుసార్లు టాప్ సెంట్రల్ బ్యాంకర్‌గా దాస్ అగ్రస్థానాల్లో నిలవడం విశేషం.

కేంద్రానికి దన్నుగా..

గవర్నర్‌గా ఊర్జిత్ పటేల్ వైఖరితో ఆర్బీఐ-కేంద్రం మధ్య దూరం పెరిగిన వేళ దాస్‌ను మోదీ సర్కారు తీసుకొచ్చింది. నిజానికి అప్పటికే దాస్ రిటైరైపోయారు. ఈ క్రమంలో తనపై కేంద్ర పెద్దలు పెట్టుకున్న నమ్మకాన్ని ఎప్పటికప్పుడు నిలబెట్టుకుంటూపోయిన దాస్.. ఆర్బీఐ మిగులు నగదు నిల్వలను కేంద్ర ఖజానాకు తరలించడం మిక్కిలి ప్రాధాన్యతను సంతరించుకున్నది. అంతేగాక ఏటా కేంద్రానికి భారీగా డివిడెండ్లనూ అందించారు. గత ఆర్థిక సంవత్సరానికి (2023-24)గాను ఏకంగా మునుపెన్నడూలేనివిధంగా రూ.2.11 లక్షల కోట్ల డివిడెండ్‌ను అప్పజెప్పారు. నిజానికి వీటిని వ్యతిరేకించే నాడు ఆర్బీఐ గవర్నర్ పదవికి పటేల్ రాజీనామా చేయడం గమనార్హం. ఇక కరోనా సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థను బలపర్చేందుకు వడ్డీరేట్లను బాగా తగ్గించడం, ఆ తర్వాత విజృంభించిన ద్రవ్యోల్బణాన్ని అదుపు చేసేందుకు అంతే స్థాయిలో పెంచడం, వృద్ధి-ధరల మధ్య సమన్వయం కోసం సుదీర్ఘకాలం వడ్డీరేట్లను గరిష్ఠ స్థాయిల్లోనే ఉంచడం దాస్‌కే చెల్లింది. 2016లో పాత పెద్ద నోట్ల రద్దు అంశంలోనూ నాటి ఆర్బీఐ గవర్నర్ పటేల్ కంటే దాసే కీలక పాత్ర పోషించడం విశేషం.

పేరు	: సంజయ్ మల్హోత్రా
వయసు	: 56 ఏండ్లు
చదువు	: ఐఏఎస్ (1990 బ్యాచ్ రాజస్థాన్ కేడర్)
అనుభవం	: 33 ఏండ్లు
ప్రస్తుత హోదా	: కేంద్ర రెవెన్యూ కార్యదర్శి

రూపాయి.. బెంబేలు

చారిత్రక కనిష్ఠ స్థాయి 84.86కి విలువ

ముంబై, డిసెంబర్ 9: దేశీయ కరెన్సీకి మరిన్ని చిల్లులు పడ్డాయి. అంతర్జాతీయ దేశాల్లో అనిశ్చిత పరిస్థితి నెలకొనడంతోపాటు దేశీయ ఈక్విటీలు కుదేలవడంతో కరెన్సీ విలువ చారిత్రక కనిష్ఠ స్థాయికి జారుకున్నది. ఫారెక్స్ మార్కెట్‌లో సోమవారం ఒకేరోజు 20 పైసలు నష్టపోయి నెల కనిష్ఠ స్థాయిని 84.86ని తాకింది. మునుపెన్నడు లేని స్థాయికి పతనమైనట్లు అయింది. డాలర్‌కు అనూహ్యంగా దిగుమతిదారుల, విదేశీ బ్యాంకుల నుంచి డిమాండ్ నెలకొనడంతో ఇతర కరెన్సీలు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. 84.70 వద్ద ప్రారంభమైన డాలర్-రూపీ ఎక్స్ఛేంజ్ రేటు ఇంట్రాడేలో 84.86 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. చివరకు ఫారెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి కరెన్సీ విలువై 20 పైసలు కోల్పోయి 84.86 వద్ద ముగిసింది. గత శుక్రవారం 5 పైసలు పెరిగి 84.66 వద్ద ముగిసిన విషయం తెలిసిందే. ఈ నెల 4న చారిత్రక కనిష్ఠ స్థాయి 84.75ని తాకిన విషయం తెలిసిందే. రూపాయి పతనంతో భారత్ దిగుమతులపై అధికంగా చెల్లింపులు జరుపాల్సి ఉంటుంది.

రోజూ 10 లక్షల స్పామర్స్

గుర్తించిన ఎయిర్‌టెల్ ఏఐ నెట్‌వర్క్

న్యూఢిల్లీ, డిసెంబర్ 9: తమ కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత స్పామ్ ఫిల్టర్.. రోజూ 10 లక్షల స్పామర్స్‌ను గుర్తించినట్టు సోమవారం భారతీ ఎయిర్‌టెల్ ప్రకటించింది. ఇక గత రెండున్నర నెలల్లో 800 కోట్ల స్పామ్ కాల్స్‌ను, 80 కోట్ల ఎస్ఎంఎస్‌లను కూడా గుర్తించినట్టు ఈ దేశీయ ప్రైవేట్ రంగ టెలికం సంస్థ ఓ ప్రకటనలో పేర్కొన్నది. దీంతో ఎయిర్‌టెల్ నెట్‌వర్క్‌పై వచ్చిన కాల్స్‌లో 6 శాతం, ఎస్ఎంఎస్‌ల్లో 2 శాతం స్పామర్లు చేసినవేనని తేలింది. స్పామ్ కాల్స్ చేసింది, అందుకున్నది రెండింటిలోనూ ఢిల్లీ అగ్రస్థానంలో ఉన్నట్టు సంస్థ వెల్లడించింది. ఢిల్లీ తర్వాత ఏపీ, పశ్చిమ ఉత్తరప్రదేశ్ యూజర్లు స్పామ్ కాల్స్‌ను అధికంగా అందుకున్నారు. ఢిల్లీ తర్వాత ముంబై, కర్నాటకల నుంచి స్పామ్ కాల్స్ ఎక్కువగా వెళ్లాయి. అలాగే ల్యాండ్‌లైన్ ఫోన్ల నుంచే స్పామ్ కాల్స్ అధికంగా వస్తున్నట్టు కనిపెట్టారు. ఎస్ఎంఎస్‌ల విషయాని కొస్తే.. గుజరాత్, కోల్‌కతా, యూపీల నుంచి ఎక్కువగా వచ్చాయి. ముంబై, చెన్నై, గుజరాత్ వాసులే లక్ష్యంగా ఇవి వెళ్లాయి. పురుష వినియోగదారులే లక్ష్యంగా 76 శాతం స్పామ్ కాల్స్ వచ్చాయి. ఈ ఏఐ పవర్డ్ సొల్యూషన్‌ను రెండున్నర నెలల క్రితమే ఎయిర్‌టెల్ అందుబాటులోకి తెచ్చింది. కాగా, దీంతో భారతీయ తొలి స్పామ్ ఫైటింగ్ నెట్‌వర్క్‌గా భారతీ ఎయిర్‌టెల్ నిలిచింది. మొబైల్ వినియోగదారులను విసిగిస్తున్న ఈ అవాంఛిత కాల్స్, సందేశాలకు అడ్డుకట్ట వేయాలని టెలికం సంస్థలను టెలికం రంగ రెగ్యులేటర్ ట్రాయ్ ఆదేశించినది తెలిసిందే.

12 నుంచి ప్యాకాన్-2024 సదస్సు

హైదరాబాద్, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ): ప్యాకేజింగ్ రంగం పురోగతి, భవిష్యత్తు అవసరాలపై ప్యాకాన్-2024 పేరుతో ఈ నెల 12, 13 తేదీల్లో హైదరాబాద్‌లో సదస్సు నిర్వహించబోతున్నట్లు సీఐఐ తెలంగాణ ప్రకటించింది. రేపటి ప్రపంచ మార్కెట్ సవాళ్ల కోసం నేటి ఆవిష్కరణలు' అనే థీమ్‌తో ఏర్పాటుచేస్తున్న ఈ సదస్సుకు ఆ రంగానికి చెందిన నిపుణులు, ఆవిష్కర్తలు, వాటాదారులు.. పెరుగుతున్న మార్కెట్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేయాల్సిన నూతన ఆవిష్కరణలపై చర్చించనున్నట్లు సీఐఐ తెలంగాణ ఛైర్మన్ సాయి డీ ప్రసాద్ తెలిపారు. సుమారు 200మందికిపైగా ప్రతినిధులు హాజరయ్యే ఈ సదస్సులో ప్యాకేజింగ్ రంగానికి చెందిన ఉత్పత్తులను కూడా ప్రదర్శించనున్నట్లు చెప్పారు.

79 వేల దిగువకు పుత్తడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 9: బంగారం ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. దేశ రాజధాని న్యూఢిల్లీలో పుత్తడి ధర రూ.79 వేల దిగువకు పడిపోయింది. బులియన్ మార్కెట్ ముగిసే సమయానికి రూ.190 తగ్గిన తులం ధర రూ.78,960కి దిగొచ్చింది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర రూ.190 తగ్గి రూ.78,650గా నమోదైంది. కానీ వెండి ధరలు పెరిగాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి రూ.350 పెరిగి రూ.93,850 పలికింది. కానీ, హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ తులం పుత్తడి ధర స్వల్పంగా రూ.160 పెరిగి రూ.77,780కి చేరుకున్నది. అలాగే 22 క్యారెట్ గోల్డ్ ధర రూ.150 అందుకొని రూ.71,300కి చేరింది. అంతర్జాతీయంగా రాజకీయ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనడంతో ఎంసీఎక్స్ మార్కెట్లో బంగారం ధరలు పెరిగినప్పటికీ రిటైల్‌గా మాత్రం తగ్గుముఖం పట్టాయని ఆల్ ఇండియా సరాఫ్ అసోసియేషన్ వర్గాలు వెల్లడించాయి. గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 2,673 డాలర్లు పలుకగా, వెండి 32.19 డాలర్ల వద్ద ఉన్నది.

వాహన ధరలు పెంచిన టాటా, కియా

న్యూఢిల్లీ, డిసెంబర్ 9: వాహన ధరలను మరో రెండు సంస్థలు పెంచాయి. ఇప్పటికే మారుతి, హ్యుందాయ్, మహీంద్రాతోపాటు లగ్జరీ సంస్థలైన మెర్సిడెంజ్ బెంజ్, బీఎండబ్ల్యూ తమ వాహన ధరలను 3 శాతం వరకు పెంచగా..తాజాగా ఇదే జాబితాలోకి టాటా మోటర్స్, కియాలు కూడా చేరాయి. ఉత్పత్తి వ్యయం అధికం కావడంతోపాటు నిర్వహణ ఖర్చులు పెరగడం వల్లనే వాహన ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు ఇరు సంస్థలు ప్రకటించాయి. టాటా మోటర్స్ తన ప్యాసింజర్ వాహన ధరలను జనవరి నుంచి అమలులోకి వచ్చేలా 3 శాతం వరకు సవరిస్తుండగా, అదే కియో వాహనధరలు 2 శాతం వరకు పెంచుతున్నట్టు తెలిపింది.

రక్షణకు సింగరేణి యాజమాన్యం పెద్దపీట

శ్రీరాంపూర్ సీహెచ్‌పీలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ఉద్యోగులు

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 9 : సింగరేణి కార్మికుల రక్షణకు యాజమాన్యం పెద్దపీట వేస్తున్నదని శ్రీరాంపూర్ జీఎం ఎల్వీ సూర్యనారాయణ స్పష్టం చేశారు. 55వ వార్షిక సింగరేణి రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా శ్రీరాంపూర్ ఏరియాలోని సీహెచ్‌పీని శుక్రవారం రక్షణ తనిఖీ బృందం కమిటీ సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్, కార్పొరేట్ జీఎం ఎలీషా జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు సీహెచ్‌పీ సేఫ్టీ కమిటీ సభ్యులతో పూర్వపు ప్రమాదాల గురించి తెలుసుకున్నారు. ఇదివరకు జరిగిన ప్రమాదాలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. సీహెచ్‌పీలో తీసుకుంటున్న రక్షణ చర్యలపై పరిశీలించి, పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, ఏరియా ఇంజినీర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఏరియా రక్షణాధికారి శ్రీధర్‌రావు, సీహెచ్‌పీ ఇన్‌చార్జి చంద్రలింగం, రక్షణ తనిఖీ బృందం సభ్యులు గాబ్రియేల్‌రాజు, డాక్టర్ పద్మ, మహేంద్రనాథ్, హనుమాన్ గౌడ్, వెంకటేశ్వర్లు, సతీశ్‌కుమార్, శ్రీనివాస్, పిట్ కార్యదర్శి తిరుపతి, రక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జైపూర్, డిసెంబర్ 9 : ప్రతి ఒక్కరూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధిస్తూ రక్షణలో భాగస్వాములవ్వాలని ఇందారం ఖని ఓపెన్‌కాస్టు ప్రాజెక్టు అధికారి ఏ వెంకటేశ్వర్‌రెడ్డి సూచించారు. 55వ రక్షణ వారోత్సవాలను పురస్కరించుకొని ఐకే ఓసీపై కార్యక్రమం నిర్వహించారు. యాజమాన్యం యేటా రక్షణ వారోత్సవాలు నిర్వహిస్తూ కార్మికుల్లో అవగాహన పెంచుతున్నట్లు తెలిపారు. అనంతరం కార్మికులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో గని మేనేజర్ నాగన్న, రక్షణ అధికారులు సహానీ, సతీశ్ పాల్గొన్నారు.

రెబ్బెన, డిసెంబర్ 9 : బెల్లంపల్లి ఏరియాలోని ఖైరగూడ ఓసీపీలో రక్షణ పక్షోత్సవాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా రక్షణ తనిఖీ బృందం కన్వీనర్, జీఎం(ఆర్‌అండ్‌డీ) ఆర్ నారాయణరావు హాజరై, రక్షణ జెండా అవిష్కరించారు. అనంతరం ఓసీపీ క్వారీలోకి వెళ్లి, రక్షణ చర్యలు పరిశీలించారు. దుర్గామాత ఆలయంలో పూజలు చేశారు. ట్రేడ్ టెస్ట్ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కళాకారులు పాటలు, నాటికల ద్వారా రక్షణ ప్రాముఖ్యతను వివరించారు. ఏరియా జీఎం ఎం శ్రీనివాస్, బెల్లంపల్లి రీజియన్ జీఎం(సేఫ్టీ) రఘుకుమార్, ఏఐటీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు బయ్య మొగిలి, ఎస్‌వోటూ జీఎం రాజమల్లు, పీవో నరేందర్, ఏరియా ఇంజినీర్ భీంరావ్‌జాడే, ఏరియా సర్వే అధికారి చంద్రశేఖర్, పీఈ వీరన్న, మేనేజర్ శంకర్ పాల్గొన్నారు.

బెల్లంపల్లి, డిసెంబర్ 9 : మందమర్రి ఏరియాలోని శాంతిఖని గనిని సేఫ్టీ కమిటీ కన్వీనర్ ఎస్‌డీ హబీబ్ హుస్సేన్, ఏరియా జీఎం దేవేందర్ తనిఖీ చేశారు. ప్రతి ఉద్యోగి రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని సాధిస్తూ రక్షణలో భాగస్వాములవ్వాలని సూచించారు. ఏరియా సేఫ్టీ అధికారి ఎం రవీందర్, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేశ్, సహాయ కార్యదర్శి, పిట్ కార్యదర్శి దాసరి తిరుపతి గౌడ్, గని మేనేజర్ సంజయ్‌కుమార్ సిన్హా, అధికారులు కనకయ్య, వెంకటరమణ, రామనాథన్, దేశాయ్, రహమత్ అలీ, అబ్దుల్ ఖాదిర్, బసవరాజు, ముస్తఫా, రాజు పాల్గొన్నారు.

తప్పు కప్పిపుచ్చుకునేందుకే మాయమాటలు

వాకిండి, డిసెంబర్ 9 : విద్యార్థిని శైలజ మృతికి సరైన కారణాలు తెలుపక ప్రభుత్వం మాయమాటలతో తప్పును కప్పిపుచ్చుకునేందుకే ఆరోపణలు చేస్తుందని మాలీ సం ఘం వాంకిడి మండలాధ్యక్షుడు వాడై బాబురావు మండిపడ్డారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ.. శైలజ కుటుంబానికి ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి సహకారం అందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భోజనం వికటించలేదని, ఆర్‌ఎంపీ వైద్యుల నిర్లక్ష్యం వల్లే విద్యార్థిని మృతి చెందిందని రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు డాక్టర్ వెంకటేశ్ అనడాన్ని ఖండిస్తునామన్నారు. విద్యార్థిని మృతిపై అనుమానాలుంటే ప్రత్యేక కమిటీ వేసి, కారణాలు తెలుసుకోవాలని సూచించారు. వి ద్యార్థిని కుటుంబానికి న్యాయం జరిగేవరకు ఉద్యమం ఉద్రిక్తతం చేస్తామని స్పష్టం చేశారు. మాలీ సంఘం డివిజన్ అధ్యక్షు డు గుర్నులే మెంగజి, దాబా గ్రామ పటేల్ మోహర్లే మహేందర్, మం డల ప్రచార కార్యదర్శి సెండే సుధాకర్, మండల కోశాధికారి బెండారే కృష్ణ, నాయకులు నగేశ్, మహేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అయ్యప్ప మహా మండల పడిపూజ



పడిపూజ చేస్తున్న నంబూద్రి గురుస్వామి

శ్రీరాంపూర్, డిసెంబర్ 9 : శ్రీరాంపూర్‌కాలనీ ప్రగతి స్టేడియంలో ఆదివారం అర్ధరాత్రి వరకు అయ్యప్పదీక్షాపరులు సామూహికంగా జిల్లాస్థాయిలో మహా సంగమం, మండల పడిపూజ ఘనంగా నిర్వహించారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ శ్రీరాంపూర్ శాఖ అధ్యక్షుడు బొడ్డు లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సాదు వీరభద్రస్వామి, ప్రధాన కార్యదర్శి భాస్కర్ల రాజేశం ఆధ్వర్యంలో దీక్షాపరులు, భక్తులు 108 మంది మహిళా మాతలు, దివ్యజ్యోతులు, మంగళహారతులతో ఆర్కే 8 కాలనీ గణేశ్ మందిర్ నుంచి శ్రీరాంపూర్ పురవీధుల్లో శోభాయాత్ర చేపట్టారు. అనంతరం కేరళ తాంత్రికులు సంజీవ నంబూద్రి గురుస్వామితో మహా సంగమం, మహా మండల పడిపూజ, 18 దివ్య పదునెట్టాంబడి కళశాల పూజ, అభిషేకాలు నిర్వహించారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు భక్తులకు అన్నదానం, తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఏబీవీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బేతి తిరుమల్ రావు, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌కిరణ్, ఎస్‌వోటూ జీఎం సత్యనారాయణ పాల్గొని, పూజలు చేశారు. అరటిచెట్లతో నీలాద్రి, ముల్కల్ల రవికృష్ణ గురుస్వాముల మిత్రబృందంతో నిర్మించిన తాత్కాలిక పూజా మందిరాలు భక్తులకు కనువిందు చేశాయి. మహారాష్ట్రలోని సిరొంచ, పెద్దపల్లి, కుమ్రం భీం ఆసిఫాబాద్, భూపాలపల్లి, మంచిర్యాల జిల్లాల నుంచి దీక్షాపరులు హాజరయ్యారు. ఏబీవీపీ శ్రీరాంపూర్ సలహాదారులు తోట వెంకటేశం, చకిలం శ్రావణ్, ఏరియా కోశాధికారి సీహెచ్ సదానందం, కార్యదర్శి పడాల లింగయ్య, బొడ రాజేశ్, కే భరత్‌రెడ్డి, రామకృష్ణ, ఐలయ్య, ఆన్‌కారి హరీశ్, శ్రావణ్, దాసరి నవీన్, దాసరి కళ్యాణ్ బన్నీ, పుట్ట రవి, ప్రాసాద్, బొద్దున రమేశ్, చారి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

హాజీపూర్/దండేపల్లి/కాసిపేట/భీమారం/మందమర్రి రూరల్, డిసెంబర్ 9 : ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ నిర్వహణ విషయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులకు పని భారతం తగ్గించాలని కోరుతూ సోమవారం జిల్లా తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం (టీఎస్జీవో) అనుబంధ సంస్థ అధ్యక్షుడు చంద్రమౌళి, కార్యదర్శి నరేందర్, టీపీఎస్‌సీఎఫ్ అసోషియేట్ అధ్యక్షుడు నాగరాజు, ట్రెజరర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంచిర్యాల డీపీవోకు వినతి పత్రం అందజేశారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్ విషయంలో లోటు పాట్లు, సాధారణ సెలవు రోజుల్లో తమకు విధుల నుంచి వెసులుబాటు కల్పించాలన్నారు. వారిలో కమిటీ సభ్యులు సుమన్, నాగరాజు, రాజేశ్, దివాకర్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే హాజీపూర్ ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కొండయ్యకు కార్యదర్శులు వినతి పత్రం అందజేశారు. దొనబండ, టీకన్నపల్లి, వేంకపల్లి కార్యదర్శులు పూదరి నరేందర్, హారిక, ప్రతిభతో పాటు, ఇతర జీపీల కార్యదర్శులు పాల్గొన్నారు. దండేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రసాద్‌కు.., కాసిపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణ సింగ్‌కు.., భీమారం ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులు కృష్ణ మూర్తి, రౌతు సృజన, బాల్నె దేవేందర్, వేముల శ్రీనివాస్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీడీవో మహ్మద్ అమ్జద్‌పాషా

సీనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రం ఇస్తున్న కార్యదర్శులు

ఎంపీడీవోకు వినతిపత్రం అందిస్తున్న జీపీ కార్యదర్శులు

తెలుగులో ఈ నెల 13న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మహాలక్ష్మీ కాంప్లెక్స్ ఏ/సి - కొత్తపేట | లక్ష్మీకళ ఏ/సి - మూసాపేట

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్, ఆర్.కె - బంజారాహిల్స్, సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట, ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్, నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి, గలేరియా - పంజాగుట్ట, పివిఆర్ - ఎర్రమంజిల్, పివిఆర్ - మూసారంబాగ్, ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి, ఐకాన్ - హైటెక్ సిటీ, ATRIUM మాల్ - గచ్చిబౌలి, PRISM మాల్ - గచ్చిబౌలి, ఎస్2 ఏ/సి - వరంగల్, వేణుమాల్ - నిజామాబాద్, ఎడిఐ తిరుమల - మహబూబ్‌నగర్, సివిఎన్‌గెలాక్స్ ఏ/సి - ఖమ్మం, తార్ 70 ఏ/సి - పాల్వంచ

లులు మాల్ - కూకట్‌పల్లి, CCPL - మల్కాజ్‌గిరి, డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్, మంత్రామాల్ - అత్తాపూర్, సుధ - శాలిబండ, అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల, ఐనాక్స్ - బంజారాహిల్స్, జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ, ఎం.పి.మాల్ - కాచిగూడ, సత్వనెక్సెస్ మాల్స్ - కూకట్‌పల్లి, అశోక ఏ/సి - వై.జంక్షన్, ఎఎంబి ఏ/సి - గచ్చిబౌలి, వెంకటేశ్వర ఏ/సి - బాన్సువాడ, అశ్విని 70 ఏ/సి - తొరూర్, హరిహర ఏ/సి - జమ్మికుంట, అన్నపూర్ణ ఏ/సి - హుజూరాబాద్, యస్‌ఆర్‌సినిమాస్ - సుల్తాన్‌బాద్, సంతోష్ 70 ఏ/సి - గజ్వేల్

ఎఎఎ ఏ/సి - అమీర్‌పేట్, ఎఎంఆర్ - మౌలాలి, ప్లాటినమ్ - అమీర్‌పేట్, స్కైమాల్ - సనత్‌నగర్, ప్లాటినమ్ - గచ్చిబౌలి, ఎంక్యూబ్ - అత్తాపూర్, సినీ స్క్వేర్ - ఉప్పల్, ఎం.జె.ఆర్ - నారపల్లి, జిపిఆర్ - కూకట్‌పల్లి, ఏషియన్‌రాధిక - కాప్రా, సినీప్లానెట్ ఏ/సి - కొంపల్లి, మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్, భువనేశ్వరి 70 ఏ/సి - ఐజ, శ్రీనివాస ఏ/సి - నర్సాపూర్, రామ 70 ఏ/సి - వనపర్తి, భవాని ఏ/సి - కొత్తకోట, రామకృష్ణ - నాగర్‌కర్నూల్

మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్, మీరజ్ సినిమాస్ - చందానగర్, రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి, లక్ష్మీనరసింహ - మియాపూర్, విజయలక్ష్మి - ఎల్‌బినగర్, టివోలి - సికింద్రాబాద్, శివగంగ - దిల్‌సుఖ్‌నగర్, సినీమార్ట్ - ఆర్.సి.పురం, షా కాంప్లెక్స్ - చింతల్, జెపి ఏ/సి - చందానగర్, బాలాజీ 70 - జగిత్యాల, మణికంఠ 70 - చేవెళ్ల, తిరుమల 70 - ములుగు, వెంకటేశ్వర - తిరుమలగిరి

NTR CINEMAS

నేడే చూడండి
అంజలి
70 ఎంఎం ఏ/సి - సికింద్రాబాద్
11.15,2.15,6.15,9.15

ఈ నెల 13న బ్రహ్మాండమైన విడుదల

సుదర్శన్ 35 ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ఎఎంబి - గచ్చిబౌలి, ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్, ఆర్.కె - బంజారాహిల్స్, సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట, ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్, నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి, గలేరియా - పంజాగుట్ట, పివిఆర్ - ఎర్రమంజిల్, పివిఆర్ - మూసారంబాగ్, ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి, ఐకాన్ - హైటెక్ సిటీ, ATRIUM మాల్ - గచ్చిబౌలి, PRISM మాల్ - గచ్చిబౌలి, లులు మాల్ - కూకట్‌పల్లి, CCPL - మల్కాజ్‌గిరి, డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్

ఎఎఎ - అమీర్‌పేట్, మంత్రామాల్ - అత్తాపూర్, సుధ - శాలిబండ, అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల, ఐనాక్స్ - బంజారాహిల్స్, జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ, ఎం.పి.మాల్ - కాచిగూడ, సత్వనెక్సెస్ మాల్స్ - కవాడిగూడ, అశోక ఏ/సి - వై.జంక్షన్, ఎఎంఆర్ - మౌలాలి, ప్లాటినమ్ - అమీర్‌పేట్, స్కైమాల్ - సనత్‌నగర్, ప్లాటినమ్ - గచ్చిబౌలి, ఎంక్యూబ్ - అత్తాపూర్, సినీ స్క్వేర్ - ఉప్పల్, ఎం.జె.ఆర్ - నారపల్లి

లక్ష్మీకళ - మూసాపేట్, జిపిఆర్ - కూకట్‌పల్లి, ఏషియన్‌రాధిక - కాప్రా, సినీప్లానెట్ ఏ/సి - కొంపల్లి, మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్, మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్, మీరజ్ సినిమాస్ - చందానగర్, రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి, లక్ష్మీనరసింహ - మియాపూర్, విజయలక్ష్మి - ఎల్‌బినగర్, టివోలి - సికింద్రాబాద్, శివగంగ - దిల్‌సుఖ్‌నగర్, సినీమార్ట్ - ఆర్.సి.పురం, షా కాంప్లెక్స్ - చింతల్, జెపి ఏ/సి - చందానగర్, మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS LLP

మలయాళంలో సూపర్ హిట్ సాధించిన చిత్రం
తెలుగులో ఈ నెల 13న బ్రహ్మాండమైన విడుదల

సప్తగిరి 70 ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
లక్ష్మీకళ - మూసాపేట్ | విజయలక్ష్మి - ఎల్‌బినగర్
తాళ్కూరి - ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్, ఆర్.కె - బంజారాహిల్స్, సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట, ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్, నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి, గలేరియా - పంజాగుట్ట, పివిఆర్ - ఎర్రమంజిల్, పివిఆర్ - మూసారంబాగ్, ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి, ఐకాన్ - హైటెక్ సిటీ, ATRIUM మాల్ - గచ్చిబౌలి, PRISM మాల్ - గచ్చిబౌలి, లులు మాల్ - కూకట్‌పల్లి, CCPL - మల్కాజ్‌గిరి, డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్

మంత్రామాల్ - అత్తాపూర్, సుధ - శాలిబండ, అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల, ఐనాక్స్ - బంజారాహిల్స్, జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ, ఎం.పి.మాల్ - కాచిగూడ, సత్వనెక్సెస్ మాల్స్ - కవాడిగూడ, అశోక ఏ/సి - వై.జంక్షన్, ఎఎంబి ఏ/సి - గచ్చిబౌలి, ఎఎఎ ఏ/సి - అమీర్‌పేట్, ఎఎంఆర్ - మౌలాలి, ప్లాటినమ్ - అమీర్‌పేట్, స్కైమాల్ - సనత్‌నగర్, ప్లాటినమ్ - గచ్చిబౌలి, ఎంక్యూబ్ - అత్తాపూర్

సినీ స్క్వేర్ - ఉప్పల్, ఎం.జె.ఆర్ - నారపల్లి, జిపిఆర్ - కూకట్‌పల్లి, ఏషియన్‌రాధిక - కాప్రా, సినీప్లానెట్ ఏ/సి - కొంపల్లి, మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్, మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్, మీరజ్ సినిమాస్ - చందానగర్, రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి, లక్ష్మీనరసింహ - మియాపూర్, టివోలి - సికింద్రాబాద్, శివగంగ - దిల్‌సుఖ్‌నగర్, సినీమార్ట్ - ఆర్.సి.పురం, షా కాంప్లెక్స్ - చింతల్, జెపి ఏ/సి - చందానగర్

శ్రీనివాస 70 ఎంఎం ఏ/సి - ఖమ్మం, వెంకటేశ్వర - మహబూబ్‌నగర్, దర్శన్ 70 ఎంఎం ఏ/సి - కామారెడ్డి, సాయిదత్త 70 ఎంఎం ఏ/సి - మెదక్, సినీమ్యాక్స్ 70 ఎంఎం - జహీరాబాద్, అలంకార్ 70ఎంఎం - సూర్యాపేట్, దుర్గాకళామందిర్ - జగిత్యాల, శ్రీనివాస 70 ఎంఎం - గోదావరిఖని, సంతోష్ 70 ఎంఎం - గజ్వేల్, వెంకటేశ్వర 70 ఎంఎం - బాన్సువాడ, లక్ష్మి 70 ఎంఎం ఏ/సి - తాండూరు

PARAM JYOTHI FILMS - 9848028739